మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 2 మార్చి 2024 పేజీలు 8

## ఎమ్మెల్సీ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఊప ఎన్నిక కౌంటింగ్ సంబందించి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ శుక్రవారం సందర్శించారు. కౌంటింగ్ కు సంబందించిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూం మ్యాప్‌లు రూపొందించాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో చేయవల్సిన ఏర్పాట్ల పై అధికారులతో చర్చించి సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు ఎస్.పి.రాములు,జడ్.పి.సి. ఈ. ఓ రాఘవేంద్ర రావు, అర్.డి. ఓ నవీన్,అర్బన్ తహశీల్దార్ ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ఉన్నారు.

# జల దోపిడితో అన్యాయం చేసిన కేసిఆర్

- కృష్ణాబేసిన్ నీటిని పెన్నాబేసిన్‌కు తరలింపు
- తొమ్మిదేళ్లైనా పూర్తికాని పాలమూరు-రంగారెడ్డి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** గత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాజకీయ బిక్ష పెట్టిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఉద్దేశ్యపూర్వకంగా కెసిఆర్ తీవ్రఅన్యాయం చేశారు అని ముఖ్యంగా జల దోపిడితో ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారు అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి ఆరోపించారు. కృష్ణబేసిన్ నీటిని పెన్నాబేసిన్‌కు కళ్ళ ముందే తరలిస్తున్నా ముఖ్యమంత్రి హోదాలో ఉన్నా కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారు. పాలమూరు జిల్లాకు దక్కాల్సిన కృష్ణానీటి వాటను ఆంధ్ర పాలకులు దోచుకెల్తుంటే ప్రేక్షక పాత్ర వహించారు అని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లైనా పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం బిఆర్‌యస్‌యే అన్నారు. శుక్రవారం ఛలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కార్యక్రమంలో భాగంగా చల్లా వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి కర్వేన రిజర్వాయర్‌ను సందర్శించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనురూధ్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నారాయణపేట ఎమ్మెల్యే డా॥ ఫర్నికారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసుదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, పరిగి ఎమ్మెల్యే టి. రాంమోహన్ రెడ్డి తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలలను ఆంధ్ర పాలకులు దోచుకపోతుంటే కెసిఆర్ దద్దమ్మలా చేశారు. దక్షిణ తెలంగాణపై ఆయన సవతితల్లి ప్రేమ చూపించారు. రాజకీయ బిక్షపెట్టిన ఈ జిల్లాను ఎడారి ప్రాంతంగా మార్చారు. అని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మూడేళ్ళలో పూర్తి కావలసిన పాలమూరు- రంగారెడ్డి పథకాన్ని తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉంది. ప్రాజెక్టు పొడవున నాసిరకం పనులు జరిగాయి. ఈ తంతు

2లో



## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యా యని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఇంటర్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని అన్నారు. కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉసిని వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సి ఈ ఓ కాంతమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉదయ్ రాజ్, డివిజన్ పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వరం స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు
- గత 19 ఏళ్లుగా పాదయాత్ర చేసే శివ స్వాములకు అన్నప్రసాద వితరణ



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** శ్రీశైల పుణ్యక్షేత్రానికి సమీపంలో గల ఉమా మహేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శారద దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని ఉదయం వేళ దర్శనం చేసుకున్న వారు స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గర్భగుడిలో వెలసిన ఉమా మహేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. గత 19 సంవత్సరాల నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు ఉమామహేశ్వర స్వామి దేవాలయం దగ్గర అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మేఘారెడ్డి నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, చైర్మన్ ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, సత్యశీలారెడ్డి, శివ యాదవ్, రాములు యాదవ్, వెంకటేష్ గౌడ్, వడ్డె వెంకటేష్, తదితరులు ఉన్నారు.



## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కొరకు స్పెషల్ డ్రైవ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ధరణి నూతన మార్గదర్శకాలపై ఆర్డిఓలు, తహసిల్దార్లతో సమావేశమైన కలెక్టర్ ,జిల్లాలో గల ధరణి సమస్యలపై ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం శుక్రవారం నుంచి మండల స్థాయిలో నిర్వహించే స్పెషల్ డ్రైవ్ ను తహసిల్దార్ లు క్షేత్రస్థాయిలో పర్యటించి ధరణి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాలలో 2448 ఫిర్యాదులు ధరణి సమస్యలపై తమ దృష్టికి వచ్చాయని, వీటన్నికి పరిష్కారం లభించే దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నేటి నుంచి ఈనెల 9వ తేదీ వరకు ప్రతి మండలంలో ధరణి సమస్యలపై తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదు చేసిన వాటి వివరాలను సంబంధిత తాహసిల్దార్ కార్యాలయంలో తమ ఫిర్యాదులను సమీక్షించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా ప్రజలను కోరారు. జిల్లాలో గ్రీవెన్స్ ల్యాండ్ మేటర్ విషయమై 2323 ఫిర్యాదులు ఉన్నాయని, మరియు వివిధ ఖాతాలను ఒకే ఖాతాగా చేయడానికి 125 ఫిర్యాదులు అందాయని ఇట్టి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సమీక్షించి తగిన పరిష్కారం సూచించాలని తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ధరణి నూతన మార్గదర్శకాల సమస్యల పరిష్కారంపై తాసిల్దార్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం వివిధ దశలుగా ఉంటుందని తాహసిల్దార్, ఆర్డీవో స్థాయి, కలెక్టర్ స్థాయిలో ,సిసిఎల్ఎ పరిధిలలో దరఖాస్తుల పరిష్కారం ఉంటుందని ముఖ్యంగా తాహసిల్దార్ స్థాయిలోనే ఎక్కువ సమస్యలు పరిష్కారా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక బంధాలు ఏర్పాటు చేసుకోవాలని, బృందంలో డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ,సర్వేయర్, తమకు అందుబాటులో ఉన్న రెవెన్యూ సిబ్బందిని వినియోగించుకోవాలని , గ్రామ పంచాయతీల వారిగా భూ ఫిర్యాదులను పరిశీలించాలని, అన్ని రికార్డుల పరిశీలన అనంతరం తాహసిల్దార్ స్థాయిలోనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సేత్వార్ ,కాస్ర, పహాని ,వన్ బి, రిజిస్టర్లు ధరణిలో అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పెండింగ్ దరఖాస్తులను వాటితో పాటు వచ్చిన డాక్యుమెంట్లను బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, అసైన్డ్, ఇనాం, భూదాన్, వక్ఫ్ ,దేవాదాయ భూముల వివరాలు కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. రానున్న 10 రోజుల్లోనే అధికారులు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని ఎలాంటి ఫిర్యాదులు కూడా పెండింగ్లో ఉంచరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు, వివిధ మండలాల తాహసిల్దార్లు, ధరణి కోఆర్డినేటర్ సంపత్ ,డిటి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జల దోపిడితో అన్యాయం చేసిన కేసిఆర్

(మొదటిపేజీ తరువాయి)





టిఆర్‌యస్ పాలకుల డైరక్షన్‌లోనే జరిగా యి. కృష్ణానదిలో తెలంగాణకు రావలసిన నీటి వాటాపై పోరాటం చేయలేదు అన్నారు. కెసిఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండింటే 299 టిఎంసిలకు బదులు 577 టిఎంసిలు వాటా వచ్చేది అన్నారు. కెసిఆర్ డిజైన్ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టులో కుంగి పోయింది అన్నారు. ఉత్తర తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి చేసి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారు అని విమర్శించారు. దక్షణ తెలంగాణను ఉద్దేశ్యపూర్వకంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు. మేడిగడ్డ ప్రపంచంలోనే అద్భుతం అని చెప్పిన కెసిఆర్ ఈ రోజు మేడిగడ్డ కూలిపోతే అది బొందల గడ్డ అని చెప్పడం విడ్డూరం అన్నారు. సియం కెసిఆర్ కొడుకు కెటిఆర్ ఇప్పుడు బొందల గడ్డకు ఎందుకు వెళ్తున్నారు అని ప్రశ్నించారు. ఛలో పాలమూరు రంగారెడ్డి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్, కాస్మోటిక్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని డ్రగ్స్, కాస్మోటిక్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, నియమ నిబంధనల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వనపర్తి డ్రగ్ ఇన్స్పెక్టర్ రశ్మిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ఆదేశించారు. శుక్రవారం డ్రగ్‌ఇన్స్పెక్టర్ రశ్మి ఎమ్మెల్యే మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. వారు వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మందుల దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించి అందులో విక్రయించే మందుల తేదీలను, వాటి రికార్డులను పక్కాగా అమలయ్యేలా చూడాలని, అనుమతుల్లేని మందుల దుకాణాలను గుర్తించాలని పేర్కొన్నారు.

## మూడు ఉన్నత ఉద్యోగాలు సాధించిన భీమవరంకి చెందిన యువకుడు

**మహబూబ్‌నగర్ (అల్లంపూర్) మేజర్ న్యూస్:** అలంపూర్ మండలం లోని భీమవరం గ్రామానికి చెందిన బి.రవింద్రారెడ్డి , కృష్ణవేణి దంపతులు కుమారుడు బి.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం వెలువడిన గురుకుల ఫలితాలలో జేఎల్, పిజిటి ,టిజిటి, ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించారు. అంతకు ముందే రైల్వేలో ఉద్యోగం చేస్తూనే ఉన్నత ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతు కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు పొందడంతో



గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే అవుతుందని శ్రీనివాస్ రెడ్డి మరోసారి నిరూపించారు.తన విజయంలో తల్లి తండ్రుల ప్రోత్సాహం, స్నేహితుల ,బంధువుల తోడ్పాటు మరువలేనిది అని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో అమల్లోకి వచ్చిన గృహ జ్యోతి పథకం

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహ జ్యోతి పథకం అమల్లోకి రావడంతో అర్హులైన వారికి జీరో కరెంటు బిల్ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించిన కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లును ఇచ్చారు. 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించిన వారికి మాత్రం మొత్తం కరెంటు బిల్లు కట్టవలసిందేనని తెలిపారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే పోటి పరీక్షలు

### - ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన ప్రజా వైద్యశాల ఎండి మధుసూదన్ రెడ్డి, ప్రతిభ

**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఫిబ్రవరి 18 తేదీన ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. శుక్రవారం పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ అంబేద్కర్ కళా భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండి ప్రతిభ ,మధుసూదన్ రెడ్డి, గారు మరియు జె పి ఎన్ సి ఈ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ రవికుమార్, ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజేత వెంకట్ రెడ్డి, హాజరై ప్రతిభ మరియు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశలో



ఉన్నప్పుడు ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో సభ్యత్వం తీసుకొని అనేక రకాలుగా ఉద్యమం నిర్వహించడం జరిగిందని అన్నారు. మెడికల్ కళాశాలలో రెండు సంవత్సర కాలం పాటు కళాశాల ప్రెసిడెంట్‌గా ఉండి ఎన్నో హక్కులు సాధించుకు న్నామని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ నేర్పించిన క్రమశిక్షణతో ఉన్నతస్థాయికివచ్చామని వారు తెలియజేశారు. క్రమశిక్షణకు మారుపేరే ఎస్ఎఫ్ఐ అని వారు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమం ధర్నాలు రాస్తారోకోలు కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకంతాన్ని వెలికి తీయడానికి ఇలాంటి పోటీ పరీక్షలు ఎన్నెన్నో నిర్వహిస్తారని అన్నారు. ప్రతిభ కనబరిచిన ప్రతి పాఠశాలకు మొదటి, రెండవ బహుమతు అందజేశామని.అన్నారు.జిల్లా మొదటి బహుమతి 10,000 పంచవటి హై స్కూల్ నందిని రెడ్డి. రెండో బహుమతి 5000 సయ్యద్ మిస్సభాహుద్దిన్ రెయిన్ బో స్కూల్ మూడో బహుమతి 3000 స్నేహస్ సాయి రిషి స్కూల్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్ నాయకులు నందు, శ్రీనాథ్, రమాదేవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీల వాటాసాధనకై మొదలైన బీసీల మహా పాదయాత్ర

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** చట్టసభల్లో బీసీల వాటా సాధనకై మొదలైన రాష్ట్ర స్థాయి మహా పాదయాత్ర శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా, నవాబ్ పేట మండలంలోని మెరుగోని పల్లికి భారీ కార్లతో ర్యాలీగా చేరుకొంది.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ పండుగ సాయన్న దొరల గడిలను బద్దలు కొట్టి ప్రజలందరికీ విముక్తి కల్పించారు, అతని ఇంటిపేరు పండుగ వచ్చింది కానీ అతను ఎక్కడుంటే అక్కడ పండుగనే, అని అన్నారు,రాజ్యం భ్రష్టమై అవినీతి, దోపిడీ అత్యాచారాలు పెరిగినప్పుడు ప్రజల నుండి వీరులు ఉద్భవిస్తారు. అట్లా



ప్రజలు రూపొందించుకున్న నాయకుడు తెలుగొల్ల పండుగ సాయన్న. భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. పండుగ సాయన్న 1860 నుండి 1900 వరకు జీవించి ఉండవచ్చు. 35-38 ఏళ్ల వయసులో చంపబడి ఉండవచ్చు. పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడు. ప్రజలను దోసుకుంటున్న దొరల,దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచినట్టుగా మాత్రమే దూర ప్రాంతాల వాళ్ళు అనుకుంటారు. కానీ రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు.కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు,భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు.పండుగ సాయన్న కథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక గాయకులు 12 మెట్ల కిన్నెరపై వీరోచితంగా గానం చేస్తారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఖిల్లాషాపూర్ వరకు దాదాపు 360 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగ నున్నది అని అన్నారు. ఈ మహా పాదయాత్రలో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయి నరేందర్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లం లింగమూర్తి మండల బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ కంటెంట్‌తో విద్యార్థుల్లో మరింత పురోగతి - ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా

**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈ కంటెంట్‌తో విద్యార్థుల్లో మరింత పురోగతి సాధ్యమవుతుందని గద్వాల మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, ఆంగ్ల విభాగం వారి ఆధ్వర్యములో డిగ్రీ ఇంగ్లీష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఈ కంటెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ-కంటెంట్ ద్వారా విద్యార్థులకు కోర్సు సంబందిత సులభంతరమైన అంశాలను



పొందుపర్చబడిందన్నారు. వీటి ద్వారా విద్యార్థులలో పురోగతిని సాధించవచ్చని తెలిపారు. అలాగే ఆంగ్ల విభాగ అధిపతి పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ డిగ్రీ స్టడీ మెటీరియల్ సాఫ్ట్ కాపీ రూపంలో విద్యార్థుల మొబైల్స్‌కు వాట్సాప్ గ్రూపు ద్వారా చేరవేయబడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపతినాయుడు మాట్లాడుతూ ఈ - కంటెంట్ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆంగ్ల విభాగ అధ్యాపకులు డాక్టర్. ఏ రాములు, డాక్టర్ కుమారస్వామి, మల్లికార్జున్, జి. లలిత తదితర అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు, డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహ చారి ద్వితీయ పుత్రుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారిని ఆదర్శ దంపతులుగా నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపా పలతో వర్ధిల్లాలి అని దీవించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహాజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీ.జీ.పీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహశీల్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు.

# ఎంపీటీసీలకు హామీలు తప్ప అమలు చేయలే

**- నిధులు విధులు లేక అవమాన పడ్డాం - స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా ఓటు మేమే వేసుకుంటాం**

**- పోటీ చేసి ఆత్మగౌరవం చాటుకుంటాం - తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు గడీల కుమార్ గౌడ్**



**పాలమూరు మేజర్‌న్యూస్:** గత 18 ఏండ్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల దృష్టికి తీసుకువెల్లినం. అన్ని పార్టీలు మాకు హామీలు ఇచ్చాయి కానీ అమలు చేయలేదని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు గడీల కుమార్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిధులు విధులు అధికారాల సాధన కోరుతూ శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని వివి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యవర్గ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసిల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ సంఘం పనిచేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి తమకు ఎలాంటి నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడంలో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విఫలం చెందాయని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో తమకు ప్రాధాన్యత ఇవ్వకుండా తీవ్ర నిరాశకు అవమానాలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో గెలిచేందుకు లక్షల్లో ఖర్చు చేసుకొన్నా గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో సమావేశాల్లో తమకు కనీసం గౌరవ మర్యాదలు లేకపోగా అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థులను బరిలోకి దించుతామన్నారు. జిల్లాకో ఎంపీటీసీ అభ్యర్థిని పోటీలో పెట్టి తమ ఆత్మ గౌరవాన్ని చాటుకుంటామన్నారు. తాము తీసుకున్న నిర్ణయానికి సహకరించాలని ఆయా రాజకీయ పార్టీలు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంకిల్లా రఘునాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, ఉపాధ్యక్షులు నరేష్, కోశాధికారి మన్నె రాజు మహబూబ్‌నగర్‌తో పాటు జోగులాంబ గద్వాల నారాయణపేట వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు కృష్ణ, వీర రాఘవరెడ్డి, సుబ్బయ్య యాదవ్, మంగి విజయ్, సంఘం ప్రతినిధులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, సీసీ కుంట ఎంపీటీసీ ఉషారాణి పాల్గొన్నారు.

## కొత్త పీఆర్సీలో మాస్టర్ స్కెల్స్ సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చెయ్యండి

**- పిఆర్టియుటిఎస్ గౌరవ అధ్యక్షులు ఆశప్ప,మండల అధ్యక్షులు విరూపాక్షప్ప పాటిల్, ప్రధాన కార్యదర్శి ఢీ.శేఖర్**





**కృష్ణ మేజర్‌న్యూస్:** 2018 సం తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు గత పీఆర్సీలో మాస్టర్ స్కేల్స్ సరిగా రూపొందించక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కావున కొత్త పీఆర్సీలో మాస్టర్ స్కేల్స్ సవరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని పిఆర్టియుటిఎస్ మండల గౌరవ అధ్యక్షులు ఆశప్ప, అధ్యక్షులు విరూపాక్షప్ప పాటిల్ ,ప్రధాన కార్యదర్శి ఢీ.శేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు గత పీఆర్సీలో ఎలాంటి ప్రత్యేక అలవెన్స్ లు పెంచలేదని కనీసం ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు.కావున కొత్త పీఆర్సీలో అలవెన్స్ లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా ఫిట్మెంట్ వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలన్ని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయులు పని చేయడానికి ఆసక్తి చూపకపోవడం వలన ప్రత్యేక అలవెన్స్ కింది రూరల్ అలవెన్స్ అమలు చెయలన్ని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం ఉద్యోగులను బదిలీ చేయకపోవడం, ప్రతి పీఆర్సీలో జెఎల్ కెడర్– ఎస్ఏ కెడార్ మరియు ఎస్ఏ కెడార్ –ఎస్జిటి కెడార్ ఉపాధ్యాయులు బేసిక్ పే మరియు జీతాలలో భారీ వ్యత్యాసం ఏర్పడిందన్నారు.కాబట్టి కొత్త పీఆర్సీలో బేసిక్ పే , శాలరీస్ లో వ్యత్యాసం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కావున కొత్త పీఆర్సీ కమిటీ ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించి మేలు చేయాలని కోరారు.

## న్యాయ వృత్తికి క్రమశిక్షణే కీలకం





**పాలమూరు మేజర్ న్యూస్ :** న్యాయవాద వృత్తిలో క్రమశిక్షణ అత్యంత ప్రధానమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ.పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవాసదనంలో ఏర్పాటుచేసిన ప్యారాలీగల్ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తాను కూడా విద్యార్థి దశ నుండే వచ్చానని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థలో రాణించాలంటే అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిత్వ వికాసంతో పాటు, సామాజిక అంశాలను అధ్యయనం చేయాలని, వృత్తిలో ఎదురయ్యే సమస్యలను, అనుభవజ్ఞులైన న్యాయవాదులతో చర్చించి ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. పొందిన విజ్ఞానాన్ని ఆచరణలో అమలు చేయాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బారా అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదులు చెప్పిన ప్రతి అంశాన్ని రాసుకోవాలని విషయ అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతిరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాక రఘుపతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.యోగేశ్వర్ రాజు యాదవ్ అసిస్టెంట్ లీగలైడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేష్, న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రంనగర్ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం

**- సిఎంఓ బాలు యాదవ్ బైకాని**

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మిక తనిఖీకి వెళ్లిన సమగ్ర శిక్ష సీఎంఒ డాక్టర్ బాలు యాదవ్ బైకానీ రాం నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి దేవి తో పాటు మధ్యాహ్న భోజనం అమలు తీరు ను రుచినీ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం ను అందిస్తున్న ఏజెన్సీ వారిని సీఎంఒ అభినందించారు. ప్రతిరోజు విద్యార్థులకు రుచికరమైన శ్రేష్టమైన భోజనాలు అందించాలని తద్వారానే విద్యార్థులు ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులకే చదువు బాగా వస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోకారెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM DISTRICT JUDGE AT :: MAHABUBNAGAR
O.P.No. 17 of 2022
Between
P Pallerla Vaishnavi ...Petitioner
And
Rathlavath Mothilal and others ...Respondents
NOTICE
To,
Mudavath Ravi S/o Mudavath Limbiya, aged not known but major, Occ: Owner of Lorry bearing No.TS06UC0129, R/o H.No.6-65, Bodagutta thanda, Peddarevally Village, Balanagar Mandal, Mahabubnagar District.
...Respondent No.2
Take notice that the above O.P. filed for compensation under section 166 of M.V. Act 1988 r/w Rule - 475 of M.V. Rules against you and two others and it is posted on 15-03-2024 for your appearance, in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Court on 15-03-2024 at 10:30 AM, the petition will be decided ex-parte.
"By the order of the Court"
Sd/- N.Madhusudhan Yadav
Advocate, Mahabubnagar.
Cell: 9440465232

## పల్స్ పోలియో చుక్కలు విజయవంతం చేయాలి - తహశీల్దార్ నాన్య నాయక్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నారులకు ప్రతి ఏడాది లాగా పల్స్ పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు వేయించాలి అని తహశీల్దార్ నాన్య నాయక్ మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర సూచించారు.మండలంలో మొత్తం 8743 ఆపై చీలుకు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మొత్తం 51 బూతులు ద్వారా ట్రాన్సిట్స్ పాయింట్స్ ను ఏర్పాటు చేసి,మొబైల్ టీం ద్వారా పిల్లలందరికీ పోలియో చుక్కలు అందిస్తామని మొదటిరోజు భూత్ ఆక్టివిటీ రెండవ రోజు మరియు మూడవ రోజు టీమ్స్ ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి అని అందరూ సహకరించాలని బాధ్యతాయుతంగా అందరం కలిసి పని చేద్దాం అని తహశీల్దార్ నాన్య నాయక్, మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు వైద్య సిబ్బంది రాములు ,శ్రీనివాసులు బీచ్ పల్లి గౌడ్, శ్రీనివాసులు,రాఘవేందర్, శరభ లింగం అవినాష్ కలమ్మ పాల్గొన్నారు.

## పుట్టపల్లి శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్ర



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామంలో గ్రామ శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రకు బయలుదేరారు. శివ స్వాములు స్థానిక శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, గ్రామ దేవతలకు కాయా కర్పూరం అర్పించి, మొక్కలు తీర్చుకొని ఇడుముడి ధారణ నిర్వహించారు. ఇడుముడి ధారణ పూజా కార్యక్రమంగోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఇడుముడిలో నెయ్యి, తేనె, చక్కెర, పసుపు, కుంకుమ, గంధం, ఉత్పత్తిలు, కర్పూరం, టెంకాయలు, రవికే, బట్టలు, కొన్ని బియ్యం, వస్తువులు వేసి ఇడిముడి ధారణ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భజన పరులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రాయాత్రీకుడికి ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి చెందిన జామీయ మజీద్ మేనేజింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జకీ ఉమ్రాయాత్ర వెళుతున్న సందర్భంగా శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జామీయ మజీద్ లో పలువురు మత పెద్దలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. మక్కా షరీఫ్, మదీనాలో ప్రజల క్షేమం కోసం దువా చేయాలని కోరారు. కార్యక్రమంలో మౌలానా సఫీర్ అహ్మద్, మౌలానా మొహసిన్ పాషా ఖాద్రీ, జామీయ మజీద్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ సనా, కోశాధికారి మహ్మద్ ఇసాక్, సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పిల్లలకు మేలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** శాంతినగర్ పట్టణంలోని ఎమ్మార్సి భవనం నందు ప్రభుత్వ పాఠశాలలో చదివే ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారమైన రాగి పిండి, బెల్లం మండల విద్యాధికారి నరసింహ అందించారు. ఈ సందర్భంగా విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉదయం పూట ఖాళీ కడుపుతో వస్తున్నారని అందుకు ప్రభుత్వం అల్పాహారంగా రాగి పిండి బెల్లం కలిపి ద్రవణంగా అందిస్తున్నారని, ఈ ద్రావణాన్ని పిల్లలు త్రాగడం వలన రక్తాభివృద్ధి జరిగి రక్తహీనత తగ్గిపోయి ఐరన్ పె రిగి ఆరోగ్యవంతులుగా తయారవుతారని తెలిపారు. రాజోలి వడ్డేపల్లి మండలాలలో మొత్తం 10 యుపిఎస్ 9 హైస్కూల్, 26 ప్రైమరీ స్కూలు ఉండగా అందులో6, 700పైబడి విద్యార్థులువిద్యనభ్యసిస్తున్నారని, వారి అందరికీ పౌష్టికాహారమైన బెల్లం,రాగి పిండి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యాసారధి రెడ్డి, కొంకల పాఠశాల జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
2 మార్చి 2024

## గాలికుంటు వ్యాధులకు టీకాల పంపిణీ



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** కొంకల గ్రామంలో శుక్రవారం ఆవులకు గేదెలకు ఎద్దులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరిగిందని డాక్టర్ పుష్పలత అన్నారు. 27 మంది రైతులకు చెందిన 583 పశువులకు టీకాలు వేసినట్లు అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో ప్రసాద్ రావు. ఎల్ ఎస్ ఏ లతీఫ్ .ఓ.ఎస్ రవికిరణ్. పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన కాశీపురం వాసి



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** సంకల్ప బలం, పట్టుదల, నిరంతర సాధనఉంటే దేన్నైనా సాధించవచ్చని నిరూపించాడు అలంపుర మండలం కాశీపుర గ్రామానికి చెందిన అర్జునుడు కుమారుడు రాఘవేంద్ర. గురుకుల జూనియర్ లెక్చరర్ (భౌతిక శాస్త్రం)గా ఎంపికై అందరిచే మెప్పు పొందుచున్నాడు. ఒక వైపు వయసు మీద పడుతున్నా పోటీ ప్రపంచంలో వేల సంఖ్యలో తనతో పోటీపడుతున్నా ఏమాత్రం కృంగిపోక, తాననుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించక, నిర్ధిష్టమైన ప్రణాళిక, పట్టుదల, నిరంతర సాధనతో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగాన్ని సాంధించి, ఆ గ్రామ యువకులకు స్ఫూర్తి వంతంగా నిలిచాడు. అలంపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకుచదివి, వనపర్తిలో ఇంటర్, డిగ్రీ, బి.ఎడ్, ఎమ్మెస్సీ (భౌతిక శాస్త్రం) ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో పూర్తి చేసుకున్నాడు. సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చి మట్టిలో మాణిక్యంగా జూనియర్ లెక్చరర్గా ఎంపికైన రాఘవేంద్రను కుటుంబసభ్యులతో పాటుమిత్రులుశ్రీరాములు, నరసింహారావు, ఆనంద్, జుభేర్, రమణ, రంగ, శేఖర్ తదితరులు అభినందనలు తెలియ జేశారు.

## శ్రీశైలంకి బయలుదేరిన శివస్వాములు



**ధరూర్ మేజర్ న్యూస్:** నీలహల్లి గ్రామం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శివ స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.మార్చి 08 నా మహాశివరాత్రి సందర్భంగా మండల దీక్ష,అర్ధ మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములు ఈ దీక్షావిరమణ సమయంలో జ్యోతిర్ముడిని శ్రీశైలంలో సమర్పిస్తారు. శుక్రవారం తెల్లవారుజామున శివుడికి అభిషేకాలు నిర్వహించి,అనంతరం జ్యోతిర్ముడి వేసుకొని, నీలహాల్లీ నుంచి 16 మంది శివ స్వాములు శ్రీశైలంకి బయలుదేరారు వీరిని గ్రామంలోని ప్రజలు శివ భక్తులు, పలు దేవాలయాలకు డోల్ల చప్పులతో ఊరేగింపుగా తిరిగి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శివ భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలకు ప్రీ ఫైనల్ ఎంతగానో ఉపయోగపడుతుంది



**పానగల్ (మేజర్ న్యూస్ ):** పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు వార్షిక పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణను ఆయన శుక్రవారం పరిశీలించారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెరిగి 10వ తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ విద్యార్థులకు వివరించారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన కేతపల్లి బుచ్చయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం కింద పంపించగా ఆ రూపాయలను కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన కేతపల్లి బుచ్చయ్య మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో 5000 రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు.

# చెంచు రైతులకు ప్రత్యేక ముఖ గుర్తింపు యాప్ తో ఈకేవైసీ

### - చెంచుపెంటల్లో చెంచుల ఫారెస్ట్ పట్టాలకు ముమ్మరంగా ఈకేవైసీ చేస్తున్న అధికారులు





**లింగాల,మేజర్ న్యూస్:** నాగరిక సమాజానికి దూరంగా మండల పరిధిలో గల నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుపెంటలలో జీవనం సాగిస్తున్న చెంచు గిరిజన రైతుల ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ముఖ గుర్తింపు యాప్ తో ఈకేవైసీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గచెంచుపెంటలలో జీవిస్తున్న చెంచులకు కొత్తగా వచ్చిన ఫారెస్ట్ పట్టాల పీఎం కిసాన్ లబ్ధిదారులకు అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో వ్యవసాయ విస్తరణ అధికారులు ఈకేవైసీ చేసే పనులను ముమ్మరం చేసినట్లు అన్నారు. అటవీ ప్రాంతంలో నివసించే చెంచులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల సరైన అవగాహన లేకపోవడంతో వారి పట్టాలకు ఈ కేవైసీ చేయించుకోలేదని గుర్తించిన ప్రభుత్వం చెంచు రైతుల కోసం ప్రత్యేక యాప్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ఆధార్ కార్డు కు ఫోన్ నెంబరు లింకులేని చెంచులకు ముఖా గుర్తింపు యాప్ ద్వారా ఈ కేవైసీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 62 మంది చెంచులు ఇటీవల ఫారెస్ట్ పట్టాలు పొందాలని తెలిపారు. శుక్రవారం లోతట్టు అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ చెంచు పెంటలో వ్యవసాయ విస్తరణ అధికారులు సురేంద్ర రెడ్డి, మానస ,పంచాయతీ కార్యదర్శి జైపాల్ తదితరులు ఫారెస్ట్ పట్టాలు పొందిన చెంచు రైతులకు ఈకేవైసీ చేశారని తెలిపారు. త్వరితగతిన మిగతా చెంచు రైతులకు కూడా ఈకేవైసీ చేయడం జరుగుతుందని కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అర్హులైన వారు తమ పట్టాలకు ఈకేవైసీ చేయించుకొని ప్రభుత్వం పథకాల ద్వారా ప్రయోజనం పొందాలని సూచించారు. మండలంలోని రైతుల ఖాతాలో పీఎం కిసాన్ డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. డబ్బులు జమ కాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈకేవైసీ చేయించుకున్న ప్రతి రైతుకు దశలవారీగా వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయని తెలిపారు.

## 3వ తేది నఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధాకర్ లాల్



**నాగర్ కర్నూలు, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంకాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ పల్స్ పోలియోనకు సంబంధించి జిల్లాలోని రూట్ సూపర్వైజర్ లందరికీ శుక్రవారం శిక్షణ కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ మాట్లాడుతూ జిల్లాలోని సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ మార్చి మూడవ తేదీన జరిగే పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని, మార్చి నాలుగు, ఐదు తేదీలలో ఇంటి ఇంటికి వెళ్ళి వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఎమ్.లు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలకు ప్రజలందరూ సహకరించాలని, పల్స్ పోలియో కార్యక్రమంలో ఏ ఒక్క పిల్లవాడు కూడా మిగిలిపోకుండా నూటికి నూరు శాతం పోలియో చుక్కల్ని వేయాలని, మొదటి రోజు బూతు యందు రెండవ రోజు మూడవరోజు ఇంటింటికి తిరిగి అందరికీ వేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా హెచ్ఆర్ఏ సైట్స్ లో అనగా ఇటుక బట్టీలు కాలువల త్రవే ప్రదేశాలు లలో నివసించే వారి యందు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా. రవికుమార్ డిఐఓ మాట్లాడుతూఅందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్లకు ఆన్లైన్లోనే పల్స్ పోలియో రిపోర్టు ఇవ్వవలసిందిగా ఆదేశించారు, తమ తమ యాక్షన్ ప్లాన్ ను అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు రాష్ట్రం నుండి మరియు కేంద్రం నుండి పల్స్ పోలియో మానిటర్స్ విజిట్ చేసినప్పుడు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డి. ఎమ్.ఎచ్.ఓ. డా.వెంకట దాస్ డా. ప్రదీప్, డి.పి. ఓ. రేనయ్య, నరసింహ మరియు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రూట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో రెండు లక్షల 50 వేల రూపాయల నిధులతో శ్రీ సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్రతిష్ట మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు దంపతులు సరస్వతి మాతకు పూజలు చేశారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరికీ మంచి జరగడంతో పాటు విద్యాబుద్ధులు రావాలనే సంకల్పంతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించామని చెప్పారు, వాసవి క్లబ్, వనితక్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడంపై పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు, కల్వ మనోహర్, కల్వ హరికృష్ణ, కలిమిచర్ల రమేష్, కలిమిచర్ల గోపాల్, శివ జగదీశ్వర్, కూన చంద్రశేఖర్, జూలూరి సత్యం, వాసవి వనిత క్లబ్ అధ్యక్షుడు చిదిరి శ్రీలక్ష్మి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ లక్ష్మీ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి అశోక్ కుమార్, కొండూరు కృష్ణయ్య, వీరమల్ల పాండు, చిత్తనూరు భరత్, ఎన్ ఆర్ శ్రీధర్, శివ రాఘవేందర్ ,పిఎస్ఎన్ గుప్తా సరస్వతి శిశు మందిర్ పాలమూరు విభాగ్ అధ్యక్షులు ఓబుగారి శ్రీనివాసయ్యా, నాగర్ కర్నూలు జిల్లా సరస్వతి విద్యాపీఠం అధ్యక్షుడు శివశంకర్, మురళీధర్ రెడ్డి, గుగ్గిళ్ళ శంకర్, కూన కిషోర్, లక్ష్మారెడ్డి, రాము, సామల రాజేష్, వనంశెట్టి సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం - అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఏ ఎస్పీ %జు% రామేశ్వర్ ఒకప్రకటన లోతెలిపారు, జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 2024 ఫిబ్రవరి నెలలో షిటీమ్స్ కి మొత్తం 14 పిటీషన్ లు రాగా అందులో 08 లు, 02 పెట్టి కేసులు, 05 కౌన్సిలింగ్ లు చేయడం జరిగిందని అలాగే , 15 అవేరగనెస్ ప్రో గ్రామ్ లను నిర్వహించడం జరిగింది అని , హాట్ స్పాట్ చేయడం జరిగిందని వెల్లడించారు, చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

## గాలికుంటు టీకాలను రైతులు ఉపయోగించుకోవాలి

### - పశువైద్య అధికారి డాక్టర్ నరేందర్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నటువంటి గాలికుంటు టీకాలను అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేందర్ అన్నారు మండల పరిధిలోని తాడూరు గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు టీకాలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2న వెల్టూరు 4న పిరట్వాన్పల్లి 5న ఉప్పునుంతల 6న రాయిచెడు 7న కంసాన్పల్లి కంసాన్పల్లి తండా 11న గువ్వలోనిపల్లి 12 జప్తి సద గోడు 13న కొరటికల్లు 14న మరిపల్లి 15న లతీపూర్ 16న ముల్గర పెద్దాపూర్ 18న పెనిమిళ్ళ సిబి తండా 19న లక్ష్మాపూర్ 20న అయ్యవారిపల్లి 21న మామిళ్ళపల్లి సిబి తండా 22న విరాట్వాన్పల్లి 23న దాసర్లపల్లి 26న సూర్య తండా 27న దాసర్లపల్లి 28న తిప్పాపూర్ తిప్పాపూర్ తాండ 38న దేవదారి కుంట తండా ఉప్పరపల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు గ్రామాల్లో పశు వైద్య అధికారులు వచ్చినప్పుడు పాడ్ రైతుల సకాలంలో వచ్చి టీకాలు వేయించుకోవాలని వారి వారన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారుల సిబ్బంది రైతులుతదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్టు మల్లురవికి కేటాయించాలి

### - టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాము



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ మల్లు రవి కి కేటాయించాలని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాము కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాసంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన చాకచక్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎన్నో సలహాలు సూచనలు చేసిన గొప్ప విజన్ ఉన్న నాయకుడు మల్లు రవి అని ఆయన అన్నారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు మల్లు రవి అభ్యర్థిత్వాన్ని దృష్టిలో పెట్టుకుని, మల్లు రవికి నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ కేటాయించాలని ఆయన కోరారు. జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టు, ప్రవీణ్, యాదయ్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల చంద్ర మౌళి, ఓబిసి పట్టణ అధ్యక్షులు మన్యంకొండ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, రఘు యాదవ్, జై ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా ఆనందరావు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది ఆనంద రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్ష పదవిలో ఆయన సంవత్సరకాలం కాలం పాటుకొనసాగుతారు. 11 మంది డైరెక్టర్లకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆనందరావు న్యాయవాది అత్యధిక ఓట్లను సాధించారు. ముందుగా ఆయన అధ్యక్షుడిగా కొనసాగాలని మిగతా పదిమంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. శుక్రవారం ఆయన జిల్లా కోర్టు ప్రాంగణంలో గల న్యాయవాదుల పరస్పర సహకార సంఘం కార్యాలయంలో మాజీ అధ్యక్షుడు రవి ప్రకాష్ నుండి బాధ్యతలను స్వీకరించారు. కార్యదర్శిగా కాంతారెడ్డి, కోశాధికారిగా సతీష్ బాధ్య తలు స్వీకరించారు. డైరెక్టర్లు చంద్రమౌళి రోహిణి ఇతర న్యాయవాదులు పాల్గొ న్నారు. అధ్యక్షుడు ఆనందరావుకు సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినం దనలు తెలిపారు. తానుపదవిలో ఉన్నంతకాలం పరస్పర సహకారసంఘం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అధ్యక్షుడు ఆనంద్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు




**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో శుక్రవారము ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు జాతీయ సేవా పథకం యొక్క ప్రత్యేక సేవ శిబిరంలో భాగంగా గ్రామంలో ర్యాలీ చేస్తూ ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత, ఓటు వినియోగించకపోతే కలిగే నష్టాలు మరియు వినియోగదారుల హక్కులు ,బాధ్యతలు గురించీ గ్రామస్థులకు అవగాహన కలగచేయటానికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పీఓ రాధిక ధాములూరి ,శ్రీమతి సుప్తా సర్కార్ మరియు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

### - బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగ విలువలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పరిణయం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో బిజెపి ప్రభుత్వం పాలిస్తున్నదని, ఇది సరైంది కాదన్నారు, దేశ ప్రజల బాగోగులు బిజెపికి పట్టడం లేదని విమర్శించారు, మణిపూర్ తగలబడి పోతుంటే ప్రధాని మోడీ ఎందుకు పట్టించుకోవడం లేదో ప్రజలకు చెప్పాలని స్పష్టం చేశారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలను అనగదొక్కే ప్రయత్నం జరుగుతుందని చెప్పారు. బహుజనులు ఏకమై రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. అదే క్రమంలో రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. 20వేల ఉద్యోగాలు ఇచ్చి మెగా డీఎస్సీ అనడం సరైది కాదని హితవుపలికారు. రాష్ట్రంలో బీఈడీ చేసిన అభ్యర్థులు నాలుగు నుండి ఐదు లక్షల మంది వరకు ఉన్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గురుకుల ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ పై ప్రభుత్వానికి విన్నవించిన వాటిపై దృష్టి సారించడం లేదని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను పీడనకు రేవంత్ సర్కార్ గురి చేస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ ద్వారా ఉద్యోగాల నియామక ప్రక్రియను పట్టించుకోవడంలేదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో ఎస్సీల భూములను గుంజుకోవడం అన్యాయమని ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 30 వేల ఎకరాల ఎస్సీల లాగేసుకుందని ఆయన వెల్లడించారు. పేదల ఆస్తులు, ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వకుండా చేసే పాలన ప్రజాపాలన ఎట్లా అవుతుందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై బీఎస్పీ పోరాటం చేస్తుందని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు, పేరుకే డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రగల్బాలు పలకడం తప్ప ఆచరణలో తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం పై మండిపడ్డారు, సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు, ఇంచార్జ్ కేశవరావు, విజయ్,చందు, యోసేపు, నాగన్న, గడ్డమీది వెంకటయ్య, పృధ్వీరాజ్, తదితరులు ఉన్నారు.

## మాక్ పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు - డిఆర్‌డిఓపిడి చిన్న ఓబులేసు



**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** ఎన్నికల అవగాహన కార్యక్రమం స్వీప్ లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు డిఆర్‌డిఓపిడి చిన్న ఓబులేసు తెలిపారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలన్న లక్ష్యంతో, ఓటు విలువ యువత తెలుసుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఎన్నికల ప్రక్రియ యువత తెలుసుకోవాలని ఉద్దేశంతో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవడంలో నిర్లిప్తంగా ఉండొద్దని ఆయన యువతను సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి, బూత్ ఏజెంట్, పలు అధికారుల పాత్రను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు వరుస క్రమంలో నిలుచుని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని ఓటు హక్కును వినియోగించుకోవడం తన కర్తవ్యం అని విద్యార్థులు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎలక్షన్ డి టి కిరణ్,కళాశాల ప్రిన్సిపల్ మధుసూధన్ శర్మ, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం సాధ్యం

### - ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ జరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ సంఘీభావం తెలిపి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మానిటర్ సభ్యులు గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుశరాముడు మాదిగ, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, నాయకులు గోపాలకృష్ణ ,వంశీకృష్ణ, ఆంజనేయులు మహారాజ్, దేవని మహేష్ మాదిగ, యాదగిరి మాదిగ, రవి ప్రసాద్ మాదిగ, వర్మ మాదిగ, శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రిని పురస్కరించుకొని నేనుసైతం ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ

### - 21 దేవాలయాల్లో.... 21 రకాల పూజ సామాగ్రి పంపిణీ - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఈ నెల 8న శివరాత్రిని పురస్కరించుకొని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పూజా సామాగ్రిని పంపిణీ చేశారు. ధూప, దీప, నైవేద్యానికి నోచుకోని పలు పురాతన దేవాలయాలకు తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న శివాలయం తో పాటు శెట్టి కాంప్లెక్స్ సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, పెనుగొండ హనుమాన్ దేవాలయం, బి కే రెడ్డి కాలనీ హనుమాన్ దేవాలయంతో పాటు భూత్పూరులోని ముని రంగస్వామి దేవాలయం, మూసాపేట మండలంలోని శివాలయం హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు మార్కండేయ స్వామి దేవాలయంలో పూజ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని ప్రవీణ్ తెలిపారు. వీటితోపాటు జడ్చర్ల మండలంలోని త్రినేత్ర దశబుజ వీరాంజనేయ స్వామి దేవాలయం నవాబ్ పేట్ లోని వీరభద్ర స్వామి దేవాలయం, జడ్చర్ల, గంగాపూర్ మండలాలతో పాటు బీచుపల్లి మండలం గుర్రం గడ్డ దేవాలయాల్లో మొత్తం 21 దేవాలయాల్లో 21 రకాలైనటువంటి పూజ సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దేవాలయంలో ప్రతిరోజు నిత్యం పూజకు అవసరమయ్యే ధూపం, దీపం నూనె, కర్పూరం, అగరవత్తులు తోపాటు మొత్తం 21 రకాలైన పూజ సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఏ ఒక్కరి నుండి ఒక్క రూపాయి చందాలు వసూలు చేయకుండా స్వచ్ఛందంగా తమ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు రెండు నెలలకు సరిపడా పూజా సామాగ్రిని పలు దేవాలయాలకు పంపిణీ చేసినట్లు ప్రవీణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ రావు, రెయిన్ బో శ్రీనివాస్, హరి సెట్, శివుడు, శ్రీధర్, పాషా, ఆంజనేయులు, రామస్వామి, రామాంజనేయులు, శెట్టి శ్రవణ్, గడ్డం మయా, ఆస్కాని నరేందర్, అశోక్ దొర, సంపత్, లక్ష్మణ్, కొంగరి శ్రీనివాస్, విశ్వస్, తిరుపతయ్య గౌడ్, మధులతో పాటు ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



**వంగూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బిఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశ వర్కర్లు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కంటే ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని దాంతోపాటు జాబ్ చాటును ప్రకటించాలన్నారు. కావలసిన రికార్డ్సును అందజేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సిఐటియు మండల కార్యదర్శి బి శివరాములు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ కార్యదర్శి ఉమాదేవి ఉపాధ్యక్షురాలు సూర్య కళ సుమతి సహాయ కార్యదర్శి సూర్య కళ ప్రియాంక వివిధ గ్రామాలఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అయిజ మండల నూతన ఎంపీపీ శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు



**అయిజ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు అయిజ మండలంలోని ఎంపిపి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఎంపిపి ప్రహ్లాద రెడ్డిని గద్వాల్ జిల్లా మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ జంబ రామన్ గౌడ్ ఆయనను శాలువతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఐజ మండలంను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎంపీపీ ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ నాకు ప్రజలు నాయకులు ఇచ్చిన ఈ అవకాశం సద్వినియోగం చేసుకుంటానని అలాగే కచ్చితంగా మండలములో అభివృద్ధి పథంలో తీసుకెళ్లే విధంగా నా సేవా కార్యక్రమాలు ఉంటాయని ప్రజలు ఉన్నతాధికారులు అండదండలతో సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఐజను ఉత్తమ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎంపీపీ సుందర్రాజు బిఆర్ఎస్ పార్టీ సిందనూర్ ఎంపీటీసీ రవి రెడ్డి నాయకులు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**ఐజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ తాలూకా రాజోలి మండల అధ్యక్షుడు దస్తగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం రాజోలి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సమాన న్యాయం జరుగుతుందని బీదల పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ ఆరుగారెంటీలో పూర్తిస్థాయిలో అమలు జరుగుతున్నాయి జరుగుతాయి కష్టపడిన కార్యకర్తలు వెంటనే వచ్చిన కార్యకర్తలను మర్చిపోను అందర్నీ నా మనసులో ఉంచుకుంటాను వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో మరీ ఎక్కువగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేయాలని పార్టీ గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ వశం అయితే నాగర్ కర్నూల్ పార్లమెంటరీ స్థానం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజీ ఆర్డీఎస్ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి, రాజోలు జడ్పిటిసి భర్త మోగెన్న, పచార్ల కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయోధ్యకు బయలుదేరిన రామభక్తులు



**గద్వాల మేజర్ న్యూస్ :** బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ చొరవతో గద్వాల జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్ నుండి అయోధ్య బాల రాముడి దర్శనముకు బయలు దేరడం జరిగింది. రెండో విడత ప్రత్యేక రైలును జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు కలిసి పచ్చ జెండా ఊపి రైలు ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రతి ఒక్కరు సురక్షితంగా వెళ్లి అయోధ్య బాల రామున్నీ దర్శించుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింలు, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు కేకే రెడ్డి ,కౌన్సిలర్ రజక జయ శ్రీ,మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, శ్యామ్ ,మోహన్ రెడ్డి ,పాండు రెడ్డి,రవి అందేలా, .మహేంద్ర, ఉన్నారు.

## విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఇంటర్, పదోతరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఒక నిమిషం ఆలస్యం నిబంధనల వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ సమీక్షకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒక రెండు మూడు నిమిషాలు ఆలస్యం అయినా కానీ విద్యార్థి సరైన కారణం చూపించగలిగితే అట్టి విద్యార్థికి పరీక్ష కేంద్రంలో అనుమతించాలని సూచించారు. సెల్ ఫోన్ తో మాత్రం ఎగ్జామ్ చీఫ్ సుపరింటెంట్‌తో సహా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రంలోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని సూచించారు. ఒకవేళ ఎవరైనా తీసుకెళితే వారిపై కేసు నమోదు చేయాలని సూచించారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు సైతం ఇవే నిబంధనలు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇంటర్‌తో పాటుగా, త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్దేశిత సమయం కంటే అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను సరైన సమయానికి నడపాలన్నారు. సరైన రూట్ నిర్దేశించుకొని విద్యార్థులకు బస్సు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా చూడాలని అదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించేది లేదన్నారు. ఎవరైనా తీసుకెళ్లినట్లు తెలిస్తే కేసు బుక్ చేయడం జరుగుతుందన్నారు. పరీక్షల్లో కాపీయింగ్ కు ఎట్టిపరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వరాదని పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి.మద్దిలేటి, జిల్లా విద్యా శాఖ నుండి గణేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సంఘం నూతన భవనం ప్రారంభం ప్రత్యేక పూజలు - అధ్యక్షులు సత్తు భూపాల్ రావు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం నందు శుక్రవారం సంఘు అధ్యక్షులు సత్తు భూపాల్ రావు అధ్యక్షతన పాలకవర్గం సమక్షంలో పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు సత్తు భూపాలరావు మాట్లాడుతూ నేటి నుంచి ఈ యొక్క నూతన సంఘు కార్యాలయంలోనే విధులు నిర్వహించబడుతాయని వారన్నారు రోజురోజుకు అభివృద్ధి బాటలో అడుగులు వేస్తున్న నూతన భవనాలు నిర్మిస్తూ రైతు సోదరులకు అన్ని అందుబాటులో ఉంచుతూ ముందుకు సాగడం చాలా సంతోషంకరమని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా సహకార అధికారి రఘునాథ రావు జిల్లా సహకార కార్యాలయ సూపరిండెంట్ మధు రావు, సీనియర్ ఇన్స్పెక్టర్ నారాయణ్ రెడ్డి, సంఘు సీఈఓ కొత్త రవీందర్ రావు, కొండనాగుల సీఈఓ రాజవర్ధన్ రెడ్డి, సంఘు ఉపాధ్యక్షులు గంట కుర్మయ్య, మాజీ అధ్యక్షులు డీసీసీబీ డైరెక్టర్ మడ్డు నరేందర్ రెడ్డి, డైరక్టర్లు సూరం నారాయణ రెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, మాచర్ల సాయిబాబు, కాట్రావత్ గేమ్యా, మర్యాద కల్పన, పాంగ కృష్ణయ్య, కోట్ల వెంకటయ్య, బోడ లింగమయ్య, కడారి వెంకటమ్మ, కొత్త రవీందర్ రావు, మరియు సంఘు సిబ్బంది మల్లయ్య గౌడ్, శంకర్, శేఖర్ రెడ్డి, రజిత, శోభ, వెంకటరమణ, కాషన్న, రాములు, చున్ను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ పై యువతకు అవగాహన కార్యక్రమం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల లో ,నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కల్వకుర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు, ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు యువత ఓటు వలన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని స్వామివివేకాంద వంటి మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, పార్లమెంట్ విధానం పై కార్యక్రమం చేపట్టడం యువతకు ఎంతో ఉపయోగమని, కేంద్రం ద్వారా అనేక పథకాలు ప్రజల్లో తీసేకెళ్లంటే చదువుకున్న యువత వల్లనే సాధ్యమని వివరించారు, అనంతరం డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వారా పార్లమెంట్ విధానం పై మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు, విద్యార్థులే ప్రధాన మంత్రి, కేంద్రం మంత్రులు, ఏంపీ లుగా వ్యవహారించారు, విద్యార్థులు వివిధ రకాల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమల పై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కోట నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ శర్వాని, స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, సభ్యులు చింటూ, ఉపాధ్యాయులు సైదులు, శ్రీను, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాల అక్రమణ - పట్టించుకోని ప్రభుత్వ అధికారులు





**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మహమ్మదాబాద్‌లోఅక్రమ నిర్మాణాలకు కొనసాగుతున్నాయి అని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు అందినది. వివరాల్లోకి వెళితే, గతంలో బీసీ కాలనీలోని ఓ ఇంటి నిర్మాణం ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కడుతున్నారని స్థానిక సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్ మరియు సెక్రెటరీ రాఘవేందర్ రెడ్డి ఫిర్యాదుతో కలెక్టర్ అక్రమ ఇంటి నిర్మాణము ఆపివేయించారు. అందులో భాగంగానే ఇంటి నిర్మాణదారుకు మూడుసార్లు గ్రామపంచాయతీ తరపున నోటీసులు అందజేయడం జరిగింది. అయినప్పటికీ నిర్మాణం కొనసాగుతుండటంతో విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో పోలీసుల అండతో నిర్మాణం ఆపేయించారు. అంతేకాకుండా ఆ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో ఉన్నదా లేదా ప్రైవేటు స్థలంలో ఉన్నదా అనే విషయం తేల్చమని ప్రత్యేకంగా కోర్టు ద్వారా అడ్వకేట్ కమిషనర్ను నియమించడం జరిగింది. ఇరుపాక్షాల ఆధ్వర్యంలో, స్థానిక తహసిల్దార్ సర్వే చేసి రిపోర్టు పంపించవలసిందిగా కోర్టు ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ ప్రైవేటు వ్యక్తి అయినా ఇంటి నిర్మాణదారు గ్రామంలోని ఆ స్థల విక్రయదారు సపోర్టుతో బలవంతంగా పనులు మొదలుపెట్టి గతంలో పిల్లర్ల స్థాయిలో ఆగిపోయిన ఇంటి నిర్మాణంలో ప్రస్తుతం స్లాబ్ వేసి పనులు కొనసాగిస్తున్నారు. ఇన్ని రోజులు స్థానిక సర్పంచ్ అభ్యంతరం తెలపడంతో ఆగిపోయిన పనులు సర్పంచ్ల పదవీకాలం ముగియగానే తిరిగి ఇంటి నిర్మాణం చేపట్టడం శోచనీయం. ప్రత్యేక అధికారులు కూడా దీనిపై దృష్టి సారించకపోవడం గమనించదగిన విషయం. దాంతో గురువారం నాడు మాజీ సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యా? %ళి6:53రావీ, 3/1/2024రి% ం91 93815 77703: చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉంటుందని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా నడుచుకునేలా అక్రమ నిర్మాణదారును ఆదేశించాలని కోరారు.

## వర్గీకరణ సాధనే మాదిగ అమరవీరులకు నిజమైన నివాళి - రామేశ్వరి కురుమన్న మాదిగ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించినప్పుడే మాదిగ అమరులకు నిజమైన నివాళి అని రామేశ్వరి కురుమన్న మాదిగ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు పూలమాల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామేశ్వరి కురుమన్న మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వారు మాట్లాడుతూ జాతి అస్థిత్వం కోసం,ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరులు ఎల్లపుడూ మాదిగ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా తప్ప మాదిగలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి చెందడానికి మరో మార్గం లేదు కనుక రాజీలేకుండ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ముఖ్య నాయకులు సంధ్య అశోక్ మాదిగ, అడ్డాకుల మోషే మాదిగ, కన్న మాదిగ, తిమ్మన్న మాదిగ, దినేష్ మాదిగ, రంజిత్ మాదిగ, బుడుకల ప్రకాష్ మాదిగ, గంజిపేట కురుమన్న మాదిగ, డాక్టర్ సుధాకర్ మాదిగ, అడ్వకేట్ నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన జిల్లెల ఆదిత్యరెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ వనపర్తి ఏరియా హాస్పిటల్‌లో రంగం తిరుపతయ్య చికిత్స పొందుతున్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో ఈవిషయాన్ని చిన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. చిన్నారెడ్డి కుమారుడు జిల్లెల్ల ఆదిత్య రెడ్డి బాధితుడు తిరుపతయ్యకు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట వనపర్తి జిల్లా మత్స్యకార అధ్యక్షులు నందిమల్ల యాదగిరి, రాగి వేణు, వనపర్తి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, అబ్దుల్లా, నాగరాజు, ఆంజనేయులు, వంగూర్ చందు, బలరాం, పిట్టల శీను తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ప్రాథమిక పాఠశాల కాంసానిపల్లిలో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఎంతో ఉత్సాహంతో జరిగిన ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్‌గా విశ్వతేజ ఎంఈఓగా శివతేజ్ డిఈలోగా దినేష్ కార్తీక్ కలెక్టర్గా శ్రావణి వ్యవహరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జై శ్రీనివాసరెడ్డి మండల నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్ వచ్చి విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయ బృందం 28వ తేదీ రోజు నిర్వహించిన నేషనల్ సైన్స్ డే సందర్భంగా క్విజ్ పోటీలకు ఇంగ్లీష్ స్పెల్లింగ్ టెస్టు లలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు బయలుదేరిన రామభక్తులు

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జనవరి 22వ తేదీన ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట జరుపుకున్న అయోధ్యలోని బాలరాముడి సందర్శనానికి వనపర్తి జిల్లా నుండి ప్రత్యేక రైల్లో రామభక్తులు బయలుదేరారని వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, జిల్లాసోషల్ మీడియా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని లైంగికంగా వేధించిన కిచకుడికి దేహశుద్ధి

**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్ :** తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఒ విద్యార్థిని లైంగికంగా వేదించిన కీచకుడి కి దేహశుద్ధి చేసిన సంఘటన శుక్రవారం తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో 10వ చదువుతున్న ఓ విద్యార్థిని మానసికంగా, లైంగికంగా వేధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దీంతో ఆ విద్యార్థిని భయంతో పాఠశాలకు వెళ్లడం మానేసింది. పాఠశాలకు ఎందుకు పోవడం లేదని విద్యార్థిని ని తల్లిదండ్రులు ప్రశ్నించగా పాఠశాలలో జరిగిన విషయాన్ని తెలిపింది. పాఠశాలలో జరిగిన విషయాన్ని కాలనీవాసుల దృష్టికి తీసుకురాగా తల్లిదండ్రులు కాలనీవాసులు, గ్రామస్తులు పాఠశాలకు వెళ్లి నిలదీసి ఆ కిచకుడికి దేహశుద్ధి చేశారు. ఈ పాఠశాలకు రాకుండ వేరే పాఠశాలకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయునికి విద్యార్థి తల్లిదండ్రులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లా విద్యాధికారికి సరెండర్ చేస్తామని విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



కృష్ణ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మురహరిదొడ్డి ,కృష్ణ నది నుంచి శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా పోలిస్ సిబ్బందితో పట్టుకుని ఒక ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి డ్రైవర్ కుమ్మరి రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సురేందర్ బాబు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్ఐ హెచ్చరించారు.

## రెండు పోలియో చుక్కలు - జీవితానికి వెలుగు

**తిమ్మాజిపేట మేజర్‌న్యూస్:** 3న ఆదివారం నాడు తిమ్మజిపెట మండలంలోని పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామని 3,752 ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తిమ్మాజిపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం స్వప్న శుక్రవారం తెలిపారు. పోలియో వ్యాధి ఒక అంటూ వ్యాధి అని, దీనివల్ల చిన్నారుల్లో శిశు పక్షవాతం కలుగుతుందని దీనిని నివారించడానికి అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలు లోపు ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయడం వల్ల పోలియో వైరస్ వల్ల కలిగే శిశు పక్షవాతాన్ని నివారించవచ్చని తెలిపారు. తిమ్మాజిపేట మండలంలో 38 పోలియో బూతులు, ఒక మొబైల్ టీం, తిమ్మాజిపేట మండల కేంద్రంలోని బస్టాండులో ఒక పోలియో బూతు ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో %మీాన్రాం, ాాచీవీం%, ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, మొత్తం 180 మంది పాల్గొంటున్నారని తెలిపారు. తిమ్మాజిపేట మండలంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అన్నారు.

## ఎన్టీఆర్ జిడిసి ఉమెన్ కప్





**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో ఎన్టీఆర్ జిడిసి ఉమెన్ కప్పు పేరుతో నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ ,టెన్నికాయిట్ ,క్రీడలను నాలుగవ రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రీడలను కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ ప్రారంభిస్తూ ఆటలు మరియు క్రీడలు జీవితంలో ముఖ్యమైన భాగం ప్రస్తుతం మనం మన దైనందిన జీవితంలో ఎక్కువ సమయం పుస్తకాలు చదవడం, పోటీ పరీక్షల్లో ఉద్యోగం సంపాదించడం వాటికే పరిమితమవ ుతున్నాం. మనం ఆటలు మరియు క్రీడలు ఆడనప్పుడు మన ఆరోగ్యం అనేక సమస్యలను సృష్టిస్తుంది అందుకే ఆటలు, క్రీడల విలువలను మనం అర్థం చేసుకోవాలన్నారు. క్రీడలు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేస్తుంది ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది, అలాగే మన ఆలోచన శక్తిని మెరుగుపరిచే చదరంగం స్విమ్మింగ్ టేబుల్ టెన్నిస్ బ్యాడ్మింటన్ మొదలైన ఇండోర్ గేమ్ లను కూడా మనం ఆడవచ్చు అంటూ ప్రస్తుతం ఈ క్రీడలను కళాశాల స్థాయిలోనే నిర్వహించడం జరుగుతుంది తర్వాత జిల్లా స్థాయిలో అదేవిధంగా క్లస్టర్ స్థాయిలో కూడా నిర్వహించబోతున్నాం అన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీకి రక్తదానం



**పాలమూరు మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన నవాబ్ పేట మండలం గురుకుంట గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే డెలివరీ పేషంటుకు ఏబీ నెగటివ్ బ్లడ్ అవసరం ఉండగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అందుబాటులో లేనందున యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షులు కాగితాల మధుని సంప్రదించగా వెంటనే ఐదు నిమిషాల్లో యువశక్తి ఫౌండేషన్ మెంబెర్ రాజేందర్ తో రక్తదానం చేసి గర్భిణీ స్త్రీ ప్రాణం కాపాడారు. ఆరోగ్యవంతమైన యువతి యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ గోనెల గణేష్, ఫౌండేషన్ మెంబర్ రాజేందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ మాజీ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్ వర్ధంతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సర్కిల్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర సామాన్యమైన కుటుంబంలో పుట్టి అసామాన్యుడిగా ఎదిగిన కార్మిక నాయకుడు, సామాజిక కార్యకర్త, దళిత ఉద్యమ స్ఫూర్తి భారతీయ జనతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు – కేంద్ర మాజీ మంత్రి బంగారు లక్ష్మణ్ వర్ధంతి సందర్భంగా బిజెపి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారి సంగాల అయ్యపు రెడ్డి, బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు జి.యల్ చందు శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. సంగాల అయ్యపు రెడ్డి మాట్లాడుతూ..లిబంగారు లక్ష్మణ్ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా తదితర ఉన్నత పదవుల్లో సేవాలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కందూరి కృష్ణకాంత్, బిజెపి సీనియర్ నాయకులు సాయి గోవర్ధన్ గౌడ్, పూడూరు కృష్ణ యాదవ్, బీజేవైయం గద్వాల్ టౌన్ జనరల్ సెక్రెటరీ మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్,మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ సేవా భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గారి సహకారంతో నేటితో ఎనిమిదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం కాబడింది, సర్వేంద్రియానం నయనం ప్రధాన%శీ% చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 350 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లప్ ఆఫ్ మక్తల్ బీమా దక్కింది, నేటి శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 53 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్ సభ్యులు సెక్రటరీ వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్ , రీజియన్ చైర్మన్ రమేష్ రావు, లయన్ బి చంద్రకాంత్ గౌడ్, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్, లయన్ సత్యాంజనేయులు, కట్టా వెంకటేష్, లైన్ టీ రాకేష్ పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకలకు హాజరైన జూపల్లి అరుణ్



**పానగల్, మేజర్ న్యూస్ :** పానగల్ మండల కేంద్రంలో కెవిఎన్ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లోక రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకకు మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు యువ నేత జూపల్లి అరుణ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మండలంలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని పిలుపునిచ్చారు, గ్రామాలలో ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కోకుండా నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ సాగర్, జయ రాములు సాగర్, ముంతా భాస్కర్ యాదవ్, పుల్లారావు, కేతేపల్లి విష్ణు, బ్రహ్మయ్య రాము యాదవ్ నరేందర్ గౌడ్, వహీద్, రాంచంధర్, వెంకటయ్య యాదవ్, సురేందర్ గౌడ్ దర్గయ్య, కొండల్ రాము తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు బయలుదేరిన రామాభక్తులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో రామ మందిరాన్ని జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల నుంచి రామ భక్తులు ఆలయాన్ని సందర్శించడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన పలువురు రామాభక్తులు శుక్రవారం అయోధ్యకు ప్రత్యేక రైలులో బయలుదేరి వెళ్లారు వారిలో మండల బిజెపి అధ్యక్షుడు అజయ్ గౌడు, గ్రామ భూత్ అధ్యక్షుడు శ్రీశైలం, రాంబాబు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## నిండు ప్రాణానికి రెండు చుక్కలు : వైద్య అధికారి. రాహుల్




**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రాహుల్ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ దవఖానా నుండి గ్రామ పురవీధుల గుండా వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు.రెండు పోలీస్ చుక్కలు వేయడం తో అంగవైకల్యాన్ని దూరం చేయొచ్చని ఆయన తెలిపారు. పుట్టిన పాప నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు.ఈ ర్యాలీలో ఎంపీహెచ్ఓ విజయేందర్, అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ, సూపర్ వైజర్స్.సలోమి, కృష్ణయ్య గౌడ్ ,జగదీశ్వరి, ఎల్ డి సి శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి ఏద్దాడిని పరిష్కరించండి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** వేసవి కాలం ప్రారంభం కాకవుందే తాగునిటీ ఏద్దడి తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోటున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను నేడు సింగల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పెద్దమారు గ్రామంలో వేసవికాలం రాకముందే నీటి తాండవ మాడుతున్నదని గ్రామంలో ఉన్న చేతి పంపు బోర్లను పునరుద్ధరించాలని అదేవిధంగా గ్రామాలలో ఉన్న సమస్యల పైన వివరించి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఇట్టి విషయంపై మంత్రి స్పందించి వెంటనే చేతి పంపు బోర్లను పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రావు, గోపాల్, శాలు పెద్దమారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అర్హులు గృహజ్యోతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

### : మండల విద్యుత్ అధికారి అమర్ సింగ్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన గృహజ్యోతికి అర్హులైన విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందవద్దు అని మండల విద్యుత్ అధికారి అమర్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహజ్యోతికి అర్హులైన విద్యుత్ వినియోదారులు రేషన్ కార్డు ఆధార్ కార్డు సర్వీస్ నెంబర్ లింక్ చేసుకొని వాళ్ళు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్హత కలిగి ఉండి గృహజ్యోతి రానివారు తమ రేషన్ కార్డు ఆధార్ కార్డు మరియు కరెంటు సర్వీస్ నెంబరు వివరాలతో ఆఫీస్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్వేత



**గోపాలపేట మేజర్‌న్యూస్:** పోలికపాడు గ్రామానికి చెందిన శ్వేత ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు టీజీటీ పిజిటి జేఎన్ ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు భర్తకు పేరు సంపాదించి పెట్టింది వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని పోలిక పహాడ్ గ్రామానికి చెందిన బి శివకుమార్ భార్య శ్వేత చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న సంకల్పంతో పట్టుదలతో చదువుకోవాలని కృత నిశ్చయంతో చదువును కొనసాగిస్తూ ఉన్నది కుటుంబ బాధ్యత నిర్వహిస్తూ కన్న తల్లిదండ్రులు భర్త సహకారంతో మూడేళ్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కష్టపడి చదివి ఒకటి కాదు రెండు కాదు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించుకున్నది చదువే భవిష్యత్తు అనే ఉద్దేశంతో రోజుకు దాదాపు 8 గంటల చదువుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అని తెలిపింది.

## యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి - వీసీ ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ లైబ్రరీ ఆడిటోరియం లో స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చు కొని ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు.ఈ పోటీ ప్రపంచంలో ప్రతి క్షణం ముఖ్యమైనదని, తల్లీ దండ్రుల ఆశలను నెరవేర్చాలని, స్టడీ సర్కిల్ ద్వారా ఎంతో మంది మంచి మంచి ఉద్యాగాలు సాధించారాని, పోటీ పరీక్షలకు అనుగుణంగా విలువైన పుస్తకాలు తెప్పిస్తున్నామని, ఇప్పటికే లైబ్రరీ లో కావాల్సిన బుక్స్ ఉన్నాయని, కరెంటు అఫైర్స్ కు సంబందించిన బుక్స్, మ్యాగజైన్స్ ను అందుబాటులోకీ తెస్తామని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడిందని, అందుకు తగ్గట్లు కోచింగ్ ఇప్పిస్తామని, విద్యార్థిదశలో కష్టపడి చదివితే, జీవితాంతం సంతోషంగా ఉంటారని, ఒక్క ఓటమి కే క్రుంగి పోరాదని, నేటి ఓటమి, రేపటి గెలుపుకు నాంది అని అన్నారు.కార్యక్రమంలో చైర్మన్ డా చంద్రకిరణ్, ఐక్యూఎసి డైరెక్టర్ డా కిషోర్, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, కన్వినర్ డా భూమయ్య,కాలేజీ అఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా బషీర్ అహ్మద్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డా అర్జున్ కుమార్, అధ్యాపకులు డా రవికుమార్, గౌస్ మొయిండ్దీన్, డా ఈశ్వర్, గాలేన్న, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, స్టడీ సర్కిల్ అధ్యాపకులు జాన్సన్, రవి కుమార్, మధు, రవీందర్ గౌడ్,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల ఉప ఎన్నికల పై రాజకీయ పార్టి ప్రతి నిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు. కేంద్రం షెడ్యూల్ ప్రకారం మార్చి 4 వ తేదిన నోటిఫికేషన్ విడుదల అవుతుందని, మార్చి 11 న నామినేషన్ లకు తుది గడువు, మార్చి 12న నామినేషన్ ల పరిశీలన, మార్చి 14 నామినేషన్ ల ఉపసంహరణకు తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనునట్లు , ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ గద్వాల్ జెడ్పి మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతి నిధులు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇందులో ఓటర్లుగా ఉంటారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగానైతే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందో అదే విధంగా ప్రవర్తన నియమావళి స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, గద్వాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు , ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సురేష్ , వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ధైర్యం పెంచడానికి “టెలీమానస్” - డీఐఈఓ

### - టోల్ ఫ్రీ (14416) పై పరీక్షా కేంద్రాల్లో విస్తృత ప్రచారం



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రథమ సం. ఆంగ్లం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేసారు. ఛీఫ్ సెక్రెటరీ ఆదేశానుసారం అన్ని పరీక్షా కేంద్రాల్లో “టెలీ మానస్” టోల్ ఫ్రీ సేవల గురించి బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. విద్యార్థుల్లో పరీక్షల సమయంలో ఉండే భయం, ఆందోళనలను తొలగించడానికి టోల్ ఫ్రీ సంఖ్యకు ఫోన్ చేసి సైకాలజిస్టులచే తగు సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు అధైర్య పడకుండా నిర్భయంగా పరీక్షల్లో తమ ప్రతిభను కనబర్చాలని తెలిపారు. మూడో రోజు 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్షకు గాను మొత్తం 11426 మంది విద్యార్థులకు గాను 11026 మంది హాజరయ్యారు. 400 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ప్రథమ సం. 9085 జనరల్, 1941 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతీ కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణ

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** పరీక్షాకేంద్రాలలో సెల్‌ఫోన్‌లు అనుమతించవద్దు ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన సీఎస్ ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారుశుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలను అమలు చేస్తుందని, ఇందుకోసం లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ సంఖ్య, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ప్రజా పాలన దరఖాస్తుల్లో సమర్పించిన వారందరికీ పథకాలు అమలు అవుతాయని, ఇప్పటి వరకు సదరు సమాచారం ప్రజాపాలన దరఖాస్తులలో సమర్పించని వారు ప్రజా పాలన సేవా కేంద్రాలలో తమ వివరాలు అప్డేట్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్.పి.సి.ఈ.ఓజి.బి. శైలజ జిల్లా విద్యాశాఖ అధికారి ఘని, డీఎస్పీ లింగయ్య, డి.ఈ.ఐ.ఓ. రియాజ్ హుస్సేన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** వెల్టూరు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య గురువారం రాత్రి ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాక వెంకటయ్య టీడీపీ ప్రభుత్వంలో వైస్ ఎంపీపీగా ఆయన భార్య సాక యశోదమ్మ వెల్టూరు గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఆయన గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయనతో పాటు వెల్టూరు మాజీ ఎంపీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేష్, మద్దిగట్ల మాజీ ఎంపీటీసీ చాపల సత్యారెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757